క్లుప్తంగా

పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం



మొగల్తూరు ఉన్నతపాఠశాలలో రాగిజావను రుచిచూస్తున్న అధికారులు

మొగల్తూరు: రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పంపిణీ చేయనున్న జగనన్న విద్యా కానుక కిట్లను భద్రపరిచేందుకు మొగల్తూరులోని పెన్మత్స రంగరాజు ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. రాష్ట్ర స్టాక్ పాయింట్ అబ్జర్వేషన్ టీమ్‌లోని సభ్యురాలు ఎ.మాధవిలతతో కూడిన అధికారుల బృందం మంగళవారం ఉన్నత పాఠశాలను సందర్శించింది. మండలంలోని 68 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 10 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన బ్యాగ్స్, బుక్స్, షూస్, సాక్స్, యూనిఫామ్‌లతో కూడిన కిట్లను భద్రపరిచేందుకు స్థానిక ఉన్నత పాఠశాలలోని ఆరు గదులను ఎంపిక చేశారు. అనంతరం అదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో అందిస్తున్న రాగిజావను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ అధికారులు ఎంఎస్ శ్రీమన్నారాయణ, ఎ.రామకోటేశ్వరరావు, ఎంఈఓ పుష్పరాజ్యం, హెచ్‌ఎం మూర్తిరాజు, పి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

మేధోసంపత్తి హక్కులపై అవగాహన



మేధో సంపత్తిపై ఆన్‌లైన్ అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం, వాణిజ్యశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులపై జాతీయస్థాయి ఆన్‌లైన్ అవగాహనా సదస్సు నిర్వహించారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన ఆన్‌లైన్ అవగాహనా సదస్సులో ముంబై పేటెంట్ ఆఫీసుకు సంబంధించిన ఏజెంట్ సుస్మితా రాహుల్ బట్నాస్ రిసోర్స్ పర్సన్‌గా మేధో సంపత్తి హక్కుల రకాలు, వాటి ప్రాముఖ్యత, ఏవిధంగా పొందవచ్చు? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి, అధ్యాపకులు టి.కృష్ణ, వి.విజయలక్ష్మి, పి.దుర్గేశ్వరి, కె.స్వర్ణలత పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రహదారి నిర్మించాలి



తూర్పుపాలెంలో వినతి పత్రం అందిస్తున్న వల్లూరు గ్రామస్తులు

పెనుగొండ: వల్లూరులో చిల్లే వారి పాలెంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి, శ్మశాన వాటిక రహదారి ఏర్పాటుకు సహకరించాలని వల్లూరు గ్రామస్తులు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు తూర్పుపాలెంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఏనుగుపల్లి వరప్రసాద్, ఏనుగుపల్లి శేఖర్, మానుకొండ మల్లికార్జున్, బుడితి తాతరాజు, చిల్లే ఎస్తేరు రాణి, పుష్పరాజు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణాలకు సహకరించాలి

మార్టేరులో విశ్వ బ్రాహ్మణ సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘాల కమ్యూనిటీ భవన నిర్మాణాలకు సహకరించాలని మార్టేరుకు చెందిన ఆయా సంఘాల నాయకులు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు మంగళవారం తూర్పుపాలెంలో మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు.కార్యక్రమంలో కర్రి వేణుబాబు, మార్టేరు పెద్దలు పాల్గొన్నారు.

వీల్‌చైర్ బహూకరణ

పాలకొల్లు సెంట్రల్: రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి ఆధ్వర్యంలో వికలాంగునికి వీల్ చైర్ బహూకరించారు. మంగళవారం స్థానిక బ్రాడీపేట 1వ వీధిలో నివాసం ఉంటున్న అయినపర్తి కాశీ ప్రసాద్‌కు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు చవ్వాకుల నరేష్ మాట్లాడుతూ నడవలేని స్థితిలో ఉన్న కాశీ ప్రసాద్ విషయం రోటరీ క్లబ్ దృష్టికి రావడంతో అతనికి సహకారం అందించాలనే ఉద్దేశంతో వీల్ చైర్ బహూకరించామన్నారు. సభ్యులు కుంపట్ల రాంగోపాల్, వినుకొండ శేషాద్రి, కెవిఎస్‌బి పవన్, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ లైన్ల పనులు

పెనుమంట్ర: ఓడూరు జగనన్న కాలనీలో విద్యుత్ లైన్ నిర్మాణ పనులు మంగళవారం గ్రామ సర్పంచ్ బుర్రా రవికుమార్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, అందులో భాగంగా 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు 40 విద్యుత్ స్తంభాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

జగనన్నతోనే అందరికీ సమన్యాయం

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



శిరగాలపల్లిలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్





ఇలపర్రులో నువ్వే నా బంగారమంటూ సీఎం జగన్ బ్రోచర్‌ను ముద్దాడుతున్న కోలాటి దానమ్మ, ఓడూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో లబ్ధిదారులకు బ్రోచర్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ బుర్రా రవికుమార్

యలమంచిలి: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే జగనన్నతోనే సాధ్యమని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని శిరగాలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించి 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక దళితపేటల్లో ఆయన పర్యటించి ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రతి ఇంటి వద్ద నవరత్నాల పథకాల్లో కనీసం రెండు, మూడు పథకాలు వచ్చాయని ప్రజలంతా చెప్పడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో కూడా ఈ పథకాలన్నీ అమలు కావాలంటే అందరూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరవల్లి నరసింహమూర్తి సచివాలయ కన్వీనర్లు సజ్జా శ్రీనివాస్, దొంగ నాగలక్ష్మి శిరగాలపల్లి, మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు చిలుకూరి మురళీకృష్ణ, గుర్రాల వెంకట్రావు మాజీ సర్పంచ్ పైడి వెంకటేశ్వరరావ పార్టీ నాయకులు దేవళ్ల సుబ్బారావు, వల్లూరుపల్లి బలరామమూర్తి, చిలుకూరి వెంకట నారాయణ, గొడవర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు గ్రామాల్లోని లబ్ధిదారులు స్వాగతం పలుకుతున్నారు. గత నాలుగు రోజులుగా ముమ్మరంగా సాగుతున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఐదో రోజు మంగళవారం మండలంలోని 21 సచివాలయాల పరిధిలో విస్తృతంగా సాగింది. జెడ్పీ టీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ మొగల్తూరు, ముత్యాలపల్లి గ్రామాల్లో పర్యటించగా, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయో? లేదో? అడిగి తెలుసుకుంటున్నారు.

పోడూరులో..

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంత భారీస్థాయిలో ఇంటింటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని మినిమించిలిపాడు సర్పంచ్ రామన వీర్రాజు అన్నారు. మినిమించిలిపాడు గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్–నువ్వే మా నమ్మకం జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వీర్రాజు, పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు పాతగొలుసు రాముడు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ పర్యటించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలు సేకరించారు.

పెనుమంట్రలో..



మినిమించిలిపాడులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: సంక్షేమ పథకాల అమలులో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందంజలో ఉందని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు, ఓడూరు గ్రామ సర్పంచ్ బుర్రా రవికుమార్ అన్నారు. మంగళవారం ఓడూరు, నెలమూరు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఓడూరు గ్రామంలో సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రవికుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఈది అనిత, గ్రామ కమిటీ అధ్యక్షుడు శిలువూరి హరి వెంకట పద్మ ప్రసాదవర్మ, కన్వీనర్లు మల్లిపూడి సూరిబాబు, కాటం సురేష్, ఇందుకూరి కాశీరాజు పాల్గొన్నారు. నెలమూరు గ్రామంలో సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు, ఎంపీటీసీ సభ్యురాలు నాగరాజులక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి వెంకటపతిరాజు, నాగరాజు వెంకట రామరాజు, గ్రామ ఉప సర్పంచ్ కోయ మోహన రావు, మాజీ ఎంపీటీసీ నేలపూడి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ సాకా వెంకట్రావు పాల్గొన్నారు.

పెనుగొండలో...

పెనుగొండ: 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజా స్పందన అనూహ్యంగా ఉందని పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. మంగళవారం ఆచంట, పెనుగొండ మండలాల్లో సచివాలయాల పరిధితో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఇలపర్రు, ములపర్రు, చినమల్లం, నడిపూడి, రామన్నపాలెం, దొంగరావిపాలెం, వడలి, వెంకట్రామపురం, పెనుగొండల్లోనూ, ఆచంట మండలంలో ఆచంట, కొడమంచిలి, వల్లూరు, ఆచంట వేమవరం, కోడేరు, కందరవల్లి, కరుగోరుమిల్లి, శేషమ్మ చెరువుల్లోనూ ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యంగా ఫించన్ లబ్ధిదారులు, మహిళలు నాయకులకు, కార్యకర్తలకు, సచివాలయ కన్వీనర్లుకు స్వాగతం పలుకుతూ సీఎం జగన్ మా నమ్మకం అంటూ మద్దతుగా నిలుస్తున్నారు.

మున్సిపల్ వ్యవహారాలు సక్రమంగా సాగాలి



మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



మండవారిగరువులో జగనన్న లే అవుట్‌ను సందర్శించిన చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం: మున్సిపాలిటీ పాలనా వ్యవహారాలు సక్రమంగా సాగాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మంగళవారం ముదునూరి తన కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ గత టీడీపీ హయంలో పుష్కరాల నిధులు కూడా పూర్తిగా ఖర్చుపెట్టుకోలేని దుస్థితి నెలకొందని చెప్పారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని చెప్పారు. నిధులు మంజూరై, టెండర్ల ప్రక్రియ పూర్తయిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అలాగే పనుల నాణ్యత విషయంలో లోపాలు ఉంటే సహించేదిలేదన్నారు. రోడ్లు, డ్రెయిన్స్, శ్మశానవాటిక అభివృద్ధి పనులు వేంగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రతీ సచివాలయాన్ని తాను తనిఖీ చేస్తానని చెప్పారు. లోపాలు బహిర్గమైతే చర్యలు తప్పవన్నారు.

ఫిర్యాదులు రాకుండా చూడాలి

టౌన్ ప్లానింగ్ సెక్షన్ పనితీరుపై ఫిర్యాదులు రాకుండా చూడాలని చెప్పారు. అవకతవకలు జరిగితే సహించేది లేదన్నారు. అంతా రూల్ ప్రకారం జరగాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం రావాలని, ఆ ఆదాయం ప్రజల మౌలిక వసతులకు ఉపయోగపడాలని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలని ఆదేశించారు. అవసరమైన మేరకు శానిటరీ సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. విధుల నిర్వహణలో అలసత్వం చూపించే సిబ్బందిపై ఎలాంటి పక్షపాతం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రూ.217 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రభుత్వం ఓకే చెప్పిందని వివరించారు. మొదటి విడతగా రూ.57 కోట్లతో 1 నుంచి 9 వరకూ వార్డుల్లో పనులకు, రూ.87 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయని వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

నరసాపురం రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇల్లు లేని, అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి నరసాపురం పట్టణ పరిధిలోని సుమారు 5వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని స్థానిక ఎమ్మెల్యే, చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం నరసాపురం మండలం మండావారి గర్వు, మంగళగుంట పాలెంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణ కాలనీలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పెంచేందుకు కృషి చేయాలని, అందుకు లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. ప్రభుత్వం 20 ఎకరాలు భూములు కొనుగోలు చేసి అర్హులైనవారికి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి, విద్యుత్ సౌకర్యం, మంచినీరు, రహదారులు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించినప్పటికీ కేవలం 200 మంది మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టారన్నారు. మిగిలిన వారిని కూడా చైతన్య పరచి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఆప్కాబ్ మాజీ చైర్మన్ అండ్రాజు చల్లారావు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, హైసింగ్ ఈఈ సిద్ధాంది, డీఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ కోడూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికే ప్రాధాన్యం



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందిస్తున్న జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పట్నుంచీ మహిళల సంక్షేమానికే అన్నివిధాలా ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు అన్నారు. తూర్పుపాలెం గ్రామంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని డ్వాక్రా మహిళలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ గుబ్బల ఉషారాణి అధ్యక్షత వహించారు. సభలో జెడ్పీఫ్లోర్ లీడర్ పెద్దిరాజు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించే లక్ష్యంతో ప్రభుత్వం అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, రైతుభరోసా, నేతన్ననేస్తం, విద్యాదీవెన వంటి పథకాలను అమలు చేస్తూ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే పథకాల సొమ్ము జమచేస్తున్నదన్నారు. మహిళలంతా ఆశీర్వదించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పెద్దిరాజు, సర్పంచ్ ఉషారాణి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఐకేపీ ఏపీఎం ఎస్‌వీ ఆచార్యులు, సీఏ పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్టుముక్కల ఏసురత్నం, ఇర్రింకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకుకు రికార్డు స్థాయిలో లాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ బ్యాంకు చైర్మన్ ద్వారా హేమకుమార్

నరసాపురం: ది నరసాపురం కో–ఆపరేటివ్ అర్బన్ సొసైటీ(అర్బన్ బ్యాంకు) 20222–23 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ.1.17 కోట్లు లాభాలను గడించిందని బ్యాంకు చైర్మన్ ద్వారా హేమకుమార్, బ్యాంకు కార్యదర్శి పీఎల్ఎస్ కేశవాచార్యులు చెప్పారు. 77 ఏళ్ల బ్యాంకు చరిత్రలో ఈ స్థాయిలో లాభాలు రావడం ఇదే ప్రథమమని వివరించారు. చైర్మన్‌గా 3 ఏళ్ల పదవీ కాలం పూర్తిచేసుకున్న హేమకుమార్ మంగళవారం బ్యాంకు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లు రూ 20.36 కోట్లకు చేరాయని హేమకుమార్ చెప్పారు. గడిచిన రెండేళ్ల కాలంలోనే రూ.5 కోట్లు వరకూ డిపాజిట్లు సేకరించడం బ్యాంకు చరిత్రలో రికార్డ్ అని చెప్పారు.ఇంటి నిర్మాణానికి గరిష్ఠంగా రూ.15 లక్షలు అప్పులు ఇస్తున్నామన్నారు. బంగారంపై అతితక్కువ వడ్డీ 70 పైసలకే రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పాలకవర్గ సమావేశం తరువాత సంఘ సభ్యులకు డివిడెండ్ ప్రకటిస్తామని పేర్కొన్నారు. బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన

పాలకొల్లు అర్బన్: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని, దీని వల్ల రక్తహీనత తగ్గుతుందని మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్ అన్నారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు పరీక్షలు నిర్వహించి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పోషకాహారాన్ని గర్భిణీలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.భవాని ప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, కె.ప్రభాకరరావు, పి.ఎలిజబెత్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



తూర్పుపాలెంలో జ్యోతీరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లులో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్



పోడూరు మండలపరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: సామానిక న్యాయానికి ఆద్యుడైన జ్యోతీరావు పూలే మహనీయుడని, జ్యోతీరావు పూలే మార్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం తూర్పుపాలెంలో జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. దేశంలో అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటె మహిళోద్ధరణకు పాటు పడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, పార్టీ నాయకులు కర్రి వేణుబాబు, దంపనబోయిన బాబూరావు, కోట వెంకటేశ్వరరావు, బాలం సత్తిరాజు, తిక్కిరెడ్డి పవన్ కుమార్, కడలి నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: మహాత్మా జ్యోతీరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, చింతలపూడి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ సబ్బితి సుమంగళి, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, గవర, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు పెదపాటి పెద్దిరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, సచివాలయ మండల, పట్టణ కన్వీనర్లు పార్శి వెంకటరత్నం, ఎంఎస్ వాసు, మహిళా నాయకులు మద్దా చంద్రకళ, కర్రా జయసరిత తదితరులు పాల్గొన్నారు. అలాగే పూలపల్లి సచివాలయంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు.

వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో

పాలకొల్లు సెంట్రల్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో పూలే చిత్రపటానికి, స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ సభ్యులు షేక్ మహబూబ్ జానీ, రొక్కాల బెన్నీపాల్, కొలుకులూరి అర్జునరావు పాల్గొన్నారు. అలాగే స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాల పూలేజయంతిని నిర్వహించారు. హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, బొక్క గంగాదరరావు, కెల్ల పెద్దిరాజు, మోబీనా, కోట గణేష్‌రావు పాల్గొన్నారు. స్థానిక పీవీ రావు మాలమహానాడు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, కొర్రపాటి వీరాస్వామి, దేవ రాజేష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి చినబాబు, మైనార్టీ మత సామరస్య జిల్లా అధ్యక్షులు చాన్ భాషా, పడమట నాగబాబు, బొంద పండుబాబు, బండి సుందర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పసుపులేటి చినబాబు అధ్యక్షతన పూలేవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండేటి వరదరాజు, యుశేఖర్‌బాబు, ఖండవల్లి యేసురాజు, సనమండ శాస్త్రి, పసల బోసు తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ పిలుపునిచ్చారు. పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహాత్మజ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సుమంగళి సాగర్, జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఎంపీడీఓ ఎం.బలరామరాజు, ఎంఈఓ ప్రేమజ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమ్మలూరు మెయిన్ పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం కొల్లాబత్తుల సూర్యకుమార్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆచంటలో..

పెనుగొండ: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావ్ పూలే అని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతీరావ్ పూలే జయంతిని పెనుగొండ, ఆచంట మండలాల్లో ఘనంగా నిర్వహించారు. వల్లూరులో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, కొడమంచిలిలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఇలపర్రులో పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతిలు ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ వేండ్ర వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు ఉల్లం జ్యోతీ రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్, వేగిరాజు శ్రీనివాస్ రాజు, పీతల మందులు, పడపట్ల మధు, గుణపాటి సంజీవరావు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడలో ప్రతీ ఒక్కరూ నడవాలని సర్పంచ్ పడవల మేరీ కోరారు. జ్యోతిరావు పూలే జయంతిని సందర్భంగా మంగళవారం మొగల్తూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, వార్డు సభ్యులు పొన్నపల్లి శ్రీలక్ష్మి, రామనాథం బుజ్జి, నాయకులు పడవల సత్యనారాయణ, పొన్నపల్లి మోహన్ పాల్గొన్నారు.